జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 26, మార్చి, 2026 11 పేజీలు

# ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

ఎండపల్లి, మార్చి 25, ప్రజా జ్యోతి : మండలంలోని పాత గూడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను బుధవారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించి మధ్యాహ్న భోజన పథకం కింద నిర్మాణంలో ఉన్న వంటగది పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల నాణ్యత, పురోగతి విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం తయారీకి అవసరమైన సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు.



2



# సీఎం కప్-2025లో కరీంనగర్‌కు తృతీయ స్థానం

- 44 విభాగాల్లో 55 మెడల్స్
- విద్యార్థులను అభినందించిన కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, మార్చి 25( ప్రజాజ్యోతి ) సీఎం కప్-2025 పోటీల్లో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. సుమారు 44 విభాగాల్లో 55 మెడల్స్ సాధించిన కరీంనగర్ విద్యార్థులను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అభినందించారు.సీఎం కప్ లో భాగంగా గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పలు క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటినందుకు 79.4 పాయింట్లతో కరీంనగర్ జిల్లా మూడో స్థానాన్ని సొంతం చేసుకుంది. హైదరాబాదులో మంగళవారం నిర్వహించిన సీఎం కప్ విజేతల ఎంపిక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా జిల్లా క్రీడాకారులు కప్ అందుకున్నారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, కోచ్ లు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను కలిశారు. 2



# పెండింగ్ కేసులు వెంటనే క్లియర్ చేయాలి

## కరీంనగర్ సీపీ గౌస్ ఆలం ఆదేశాలు

కరీంనగర్ క్రైం,మార్చి 25,ప్రజాజ్యోతి : పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అధికారులకు ఆదేశించారు.బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అధ్యక్షతన నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాత కేసులు, తీవ్రమైన నేరాలపై సమీక్ష నిర్వహిస్తూ,ముఖ్యంగా మహిళలపై నేరాలు,పోక్సో కేసులు, ఆస్తి నేరాల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. 2

# ఎల్లారెడ్డిపేటలో కలెక్టర్ పర్యటన..

## గరీమ అగర్వాల్ ...

ఎల్లారెడ్డిపేట మార్చి 25 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండలంలోని గుండారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరయ్యారు .మండల కేంద్రంలో మండల వనరుల కేంద్రంలో భవిత సెంటర్ ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు మాడల్ బిల్డింగును నమూనాను ప్రారంభించిన.



2

# రేవెల్లిలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

చొప్పదండి, మార్చి 25 (ప్రజా జ్యోతి) : చొప్పదండి మండలం రేవెల్లి గ్రామంలో ఇరుగురాళ్ల సరీన్ కుమార్ అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగినట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. నాలుగు రోజుల క్రిందట మహారాష్ట్రలోని చంద్రాపూర్ కు తమ బంధువులు చనిపోతే తన ఇంటికి తాళం వేసి వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తమ క్లూస్ టీం సహాయంతో ఫింగర్ ప్రింట్స్ కలెక్ట్ చేశారు.



2

# వదంతులను నమ్మకండి... ఇంధన కొరత లేదు

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం,మార్చి 25,ప్రజాజ్యోతి : పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందనే వదంతులను నమ్మొద్దని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో పెట్రోల్,డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ఇంధన సరఫరా ఎప్పటిలాగే సజావుగా కొనసాగుతోందని,ఎక్కడా కొరత లేదని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని సూచించారు. కొరత భయంతో అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేయడం,ఇళ్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంతంగా ఉండి, ప్రభుత్వం,పోలీస్ శాఖ నుంచి వచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలని కోరారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.



## ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి**

10వ తరగతి విద్యార్థులతో పరస్పరం చర్చించి, వారు వ్రాస్తున్న పరీక్షల గురించి,పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకం ఇతర కార్యక్రమాలను సమీక్షించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రాము ,మండల తహసీల్దార్, ఎ.అనిల్ కుమార్ గారు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృపాకర్ ,మండల విద్యాశాఖ అధికారి హరికృష్ణ , పాతగుడుర్ సర్పంచ్ కొంగల జగదీశ్వర్ రెడ్డి , వివిధ శాఖల అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా రాణి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు,

## పెండింగ్ కేసులు వెంటనే క్లియర్ చేయాలి



**మొదటి పేజీ తరువాయి**

సైబర్ నేరాల నివారణ,సీఈఐఆర్ పోర్టల్ వినియోగం,సీసీటీవీ జియో ట్యాగింగ్‌పై దృష్టి పెట్టాలని అన్నారు.డ్రగ్స్, అక్రమ రవాణాపై కఠిన చర్యలు,ట్రాఫిక్ నియంత్రణ బలోపేతం, ప్రజావాణి ఫిర్యాదుల తక్షణ పరిష్కారం చేపట్టాలని సీపీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్,అదనపు డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వేణుగోపాల్, శ్రీనివాస్ జి, విజయకుమార్, వెంకటస్వామి, మాధవి, యాదగిరిస్వామి, సతీష్ లతోపాటు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు

## సీఎం కప్-2025లో కరీంనగర్‌కు తృతీయ స్థానం



**మొదటి పేజీ తరువాయి**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో జాతీయస్థాయిలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన కోచ్ లను, కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల సిబ్బందిని, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్దన్ రెడ్డి, సభ్యులు రమేష్ రెడ్డి, యోగ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిధారెడ్డి, కోచ్ లు పవన్, శ్రీకాంత్, సంపత్, విక్రం, సాయి, ఇందిరా, కిష్టయ్య రామకృష్ణ, వికాస్, శ్యాం పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో కలెక్టర్ పర్యటన..

**మొదటి పేజీ తరువాయి**

అనంతరం అధికారులతో ముచ్చటించి తక్కువ వ్యయంతో నిర్మాణం అవుతున్నందున బిల్డింగ్ నమూనాను లబ్ధిదారులకు చూపించాలని అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నరసయ్య, జనార్ధన్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, మర్రి శ్రీనివాసరెడ్డి ,గౌస్ పాషా, అధికారులు మధుసూదన్ రెడ్డి ,తాసిల్దార్ లు ఎంఈఓ హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రేవెల్లిలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**మొదటి పేజీ తరువాయి**

సరీన్ కుమార్ ఇంట్లో అర తులం బంగారం చోరీకి గురైనట్లు తెలిపారు. అలాగే తన ఇంటి పక్కన ఉన్న రేకుల లక్ష్మారెడ్డి ఇంట్లో కూడా దొంగతనం జరిగిందని పేర్కొన్నారు. లక్ష్మారెడ్డి ఖమ్మం జిల్లాలో ఉన్న తన చిన్న కూతురు దగ్గరికి వెళ్లడం వలన వాళ్ళింట్లో పోయిన వస్తువుల విలువ తెలియాల్సి ఉంది. ప్రస్తుతం సరైన కుమార్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## లోటస్ పాండ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



### నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

### పాఠశాల చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు

జమ్మికుంట, మార్చి25 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట పట్టణంలో ని లోటస్ పాండ్ పాఠశాలలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అనంతరం కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ.. విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని, చిన్నారులలో మంచి విలువలు, క్రమశిక్షణ, జ్ఞానాన్ని పెంపొందించడంలో పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. లోటస్ పాండ్ స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి సంస్కారాలను అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న విద్యాసంస్థగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని, చిన్నారులలో మంచి విలువలు, క్రమశిక్షణ, జ్ఞానాన్ని పెంపొందించడంలో పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. గ్రాడ్యుయేషన్ సందర్భంగా విద్యార్థులు అందించిన నృత్యాలు, పాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయి. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రతీకగా గ్రాడ్యుయేషన్ గౌన్స్ ధరింపజేసి సర్టిఫికెట్లు అందజేసి వారి భవిష్యత్తు విద్య ప్రయాణం విజయవంతంగా సాగాలని అతిథులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉదయ్ కిరణ్, పిన్నకిల్ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, టీచర్లు కవిత, హైమవతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..



## వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన

**కథలాపూర్, మార్చి 25(ప్రజాజ్యోతి):** మండలంలోని గంభీర్పూర్ గ్రామంలో శ్రీహనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కనుల పండువగా బుధవారం భక్త జనుల మధ్య నిర్వహించారు. ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహాకుంభసంప్రోక్షణ, ప్రథమారాధన, తీర్థ ప్రసాద గోష్ఠి, విశేష తదియారాధనలతో కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి మంగళాశాసనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనోహర్, ఉప సర్పంచ్ గండి తిరుపతి దంపతులు కలిసి పూజలు నిర్వహించారు.



గ్రామంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హనుమాన్ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్థులు, మహిళలు హనుమాన్ దీక్షపరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిప్పలపల్లి గ్రామంలో బీసీ సాధికారిక సంఘం గ్రామ శాఖ ఏర్పాటు

**- 42% రిజర్వేషన్ సాధనకు సంకల్పం**

ముస్తాబాద్, మార్చి 25 ( ప్రజా జ్యోతి ): బీసీ సాధికారిక సంఘం బలోపేతంలో భాగంగా బుధవారం రోజున ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో బీసీ సాధికారిక గ్రామ శాఖను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం బీసీ సాధికారిక సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్య ఆధ్వర్యంలో, చిప్పలపల్లి సర్పంచ్ మా శెట్టి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. గ్రామంలోని అన్ని బీసీ కులాల పెద్దమనుషులు హాజరై ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా గ్రామ శాఖ పదవులను ఈ విధంగా ఎంపిక చేశారు:

అధ్యక్షుడిగా వీరవేని అమర్, ఉపాధ్యక్షులుగా మద్దికుంట రవి, మేకల ఎల్లం, కార్యదర్శిగా గాడిచెర్ల కిషన్, ప్రచార కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా కొడి మ్యాల సతీష్, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల దేవేందర్, కోశాధికారిగా జెల్ల బాలనర్సు, ఇన్‌చార్జిగా సుద్దాల ప్రవీణ్‌ను నియమిం‌చారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా అన్ని బీసీ కులాల పెద్దలను చేర్చుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు



పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోకపోతే, బీసీలంతా ఏకమై ప్రభుత్వంపై ఉద్యమం చేపట్టి, దండయాత్ర చేస్తామని హెచ్చరించారు. 42 శాతం రిజర్వేషన్ సాధించేదాకా అన్ని వర్గాలు కలిసికట్టుగా పోరాడతామని సంకల్పం వ్యక్తం చేశారు.

# అకాల వర్షంతో జరిగిన పంట నష్టాన్ని పరిశీలించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు దండు వినోద్

కొనరావుపేట,మార్చి. 25(ప్రజాజ్యోతి) : కొనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామంలో నిన్న కురిసిన అకాల వర్షంతో వడ్లు రాలి సుమారు 50% వరకు నష్టం వాటిల్లిందనీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు దండు వినోద్, ఉన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ప్రతి ఎకరానికి రూ.20 వేల నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజనకు తమ వంతు 49% వాటా చెల్లించకుండా రైతులకు తీవ్ర అన్యాయం



చేస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బీమా చెల్లిస్తే సుమారు రూ.1500 కోట్లు ఖర్చవుతాయని భావించి, అప్పుడప్పుడు జరిగే పంట నష్టాలకు తక్కువ మొత్తంలో పరిహారం ఇచ్చి బాధ్యత నుంచి తప్పించుకోవాలనే తప్పుడు ఆలోచనతో వ్యవహరిస్తోందని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు బర్కం రమేష్, పరశురాములు, స్వావిపాల్గొన్నారు.

# మండుటెండలో ఉపాధి హామీ పనుల సందర్శన

**- కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైన అధికారులు**

**- ఐరిస్ కాప్చర్ తో కూలీలకు ఇబ్బందులు**

**- ఉపాధి హామీ పనుల సందర్శనలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మి**

చిగురుమామిడి/మార్చి 25(ప్రజా జ్యోతి)

మండుటెండలో ఉపాధి హామీ పనులు,ఉపాధి కూలీలకు ప్రభుత్వం కల్పించాల్సిన కనీస సౌకర్యాలను కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని,ఉపాధి హామీ పనుల్లో అధికారుల తనిఖీలు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మాజీఎంపీటీసీ గూడెం లక్ష్మి ఆరోపించారు.బుధవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని ఎర్రగుంటలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గూడెం లక్ష్మి సందర్శించారు.ఈ సందర్భంగా కూలీల సమస్యలను ప్రత్యక్షంగా నక్క కేతవ్వ, బొల్లి ఎంకవ్వ, బెజ్జంకి ఓదవ్వ,జిల్లెల్ల రజిత,బెజ్జంకి



కనకవ్వతోపాటు తదితర కూలీలను అడిగి తెలుసుకున్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ,పనుల ప్రదేశాల్లో త్రాగునీరు,నీడ సౌకర్యం,ప్రథమ చికిత్స పెట్టెలు వంటి కనీస వసతులు కల్పించడంలో అధికారులు ఫలమయ్యారని మండిపడ్డారు.కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఎండలో పనులు చేసే కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వారి ప్రాణాలకు ముప్పు కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఫీల్డ్ అసిస్టెంట్ లు సమయానికి మొబైల్ యాప్‌లో హాజరు నమోదు చేయకపోవడం,పనుల గుర్తింపులో జాప్యం కారణంగా కూలీలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.వ్యవసాయ పనులు లేకపోవడంతో పస్తులు ఉంటూ ఉపాధి పనులకు వస్తే నెలలు గడిచినా కూలీ డబ్బులు రాకపోవడంతో పరిస్థితి మరి దారుణంగా ఉందన్నారు.క్షేత్రస్థాయిలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యద ర్శులు, ఎంపీడీవోలు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ సౌకర్యాలను పర్యవేక్షించడంలో విఫలం కావడం వల్లే కూలీలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు.పని ప్రదేశం వద్ద కూలీల ఐరిస్ ను యాప్ సరిగ్గా గుర్తించడం లేదని,దీనివల్ల గంటల తరబడి మండుటెండలో ఇబ్బందులు పడుతునా ్నమని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి కూలీలకు కల్పించాల్సిన సౌకర్యాలను కల్పించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని గూడెం లక్ష్మి హెచ్చరించారు.

# పెన్షనర్స్ వ్యాలిడేషన్ చట్టానికి వ్యతిరేకంగా నిరసన



జమ్మికుంట, మార్చి25 ( ప్రజాజ్యోతి ): కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన పెన్షనర్స్ వ్యాలిడేషన్ చట్టానికి వ్యతిరేకంగా జమ్మికుంట తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెన్షనర్లు నల్ల బాడీలతో నిరసన చేపట్టారు. ఈ చట్టం వల్ల లక్షలాది మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు... మండల తహశీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేసినట్లు ప్రధాన కార్యదర్శి విఠల్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సంఘ బాధ్యులు, గౌరవ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారుల పౌష్టిక ఆహారం కోసం ఎగ్ బిర్యానీ




**సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్**

మంథని, మార్చి 25 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులకు పౌష్టిక ఆహార లోపం లేకుండా ఉండాలని అంగన్వాడి సెంటర్ల లో ఎగ్ బిర్యానీ ప్రవేశపెట్టిందని కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ తెలిపారు. మంథని మండలం కన్నాల గ్రామంలో బుధవారం పిల్లలకు ఎగ్ బిర్యానీ వడ్డించిన సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క చిన్నారులు అంగన్వాడి సెంటర్ వచ్చి పౌష్టికహర లోపం లేకుండా ఎగ్ బిర్యానీ తినాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, గ్రామ కార్యదర్శి మధుకర్, అంగన్వాడీ ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

చిగురుమామిడి/మార్చి 25(ప్రజా జ్యోతి)

రైతులు మొక్కజొన్న పంట ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ జంగపెల్లి ఐలయ్యలు అన్నారు.చిగురుమామిడి మండల కేంద్రంలో బుధవారం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో చిగురుమామిడి డీసీఎంఎస్ సహకారంతో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు సెంటర్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ జంగపెల్లి ఐలయ్య ,సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్,తహశీల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో విజయ్ కుమార్,మండల వ్యవసాయ శాఖ అధికారి తాటిపల్లి పూర్ణచందర్ రెడ్డిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ కు నాణ్యమైన మొక్కజొన్న ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న 2400రూపాయల మద్దతు ధరను పొందాలన్నారు.ధాన్యాన్ని విక్రయించిన వారంరోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతుందని,మెట్టప్రాంతమైన చిగురుమామిడి మండలంలో దాదాపు 2వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారని గుర్తు చేశారు.రైతులు అధిక ఆదాయం వచ్చే ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని గుర్తు చేశారు.రైతుల సమస్యను గుర్తించిన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు సెంటర్ ను ఏర్పాటు చేయడం పట్ల మంత్రికి రైతులు,నాయకులు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను అమలు చేస్తుందని వారు స్పష్టం చేశారు.కొనుగోలు సెంటర్ వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి రాజుయాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ కుతుబుద్దిన్,ఆలయ డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి,వంగ కనకయ్య, పచ్చిమట్ల జగన్ గౌడ్,పూదరి వేణుగోపాల్, గట్టు



# పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసిన ఇల్లంతకుంట మండల నాయకులు

**బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని వినతి**

**ఇల్లంతకుంట మార్చ్25(ప్రజా జ్యోతి)** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి డి సీతక్కను ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి నేతృత్వంలో బుధవారం హైదరాబాదులో కలసి బీటీరోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరారు మంత్రిని కలిసి న వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మాజీ ఎంపీపీలు వెంకట రమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసులవెంకటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, సర్పంచ్ నేరెళ్ల విజయ్,ఆకుల సత్యనారాయణ,ఎలుకఅనిల్, తో కలిసి అసెంబ్లీ ఆవరణలో మంత్రి సీతక్కను కలసి విన్నవించారు. మండలంలోని



పలు గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణంతో పాటుగా, సీసీ రోడ్ల నిర్మాణం కోసం త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని వారు సూచించారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న నిధులను కూడా త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మండల అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని, ఈ సందర్భంగా మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు. మండలానికి నిధులు విడుదల చేయుటకు అంగీకరించిన మంత్రి సీతక్కకు అందుకు సహకరించిన మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యనారాయణ కు మండల కాంగ్రెసు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలి

**- సంఘీబావం తెలిపిన బొల్లి రామ్మోహన్**

**తంగళ్ళపల్లి మార్చి 25(ప్రజా జ్యోతి)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత వైఖరితో తెలంగాణ ఉద్యమ సారధి తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణ పేరుతో వేధిస్తున్నందుకు నిరసనగా ఫిబ్రవరి ఒకటో తేదీన రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా తంగళ్ళపల్లి మండలంలో అన్ని గ్రామాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఇందుకుగాను తంగళ్ళపల్లి మండలంలో 18 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన కేసులు బుక్ చేసి ఈరోజు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గజభీంకార్ రాజన్న మాట్లాడుతూ ఇటువంటి కేసులకు భయపడేది లేదని. బిఆర్ఎస్ నాయకులను వేధిస్తే ఊరుకునేది లేదని. మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకత్వాన్ని వేధించడం మానుకొని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని మేం డిమాండ్ చేస్తున్నాం. ప్రతిపక్ష నాయకులుగా ప్రియతమ నేత కేటీఆర్ నాయకత్వంలో



ప్రభుత్వం చేస్తున్న అణిచివేత ధోరణిని ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడ ˇతామని తెలియజేస్తున్నాం. తంగళ్ళపల్లి మండల బిఆర్ఎస్ నాయకులకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లి రాంమోహన్ సంఘీబావం ప్రకటించారు. ఈ కార్యక్రమం లో మాట్ల మధు,కర్నె బాలయ్య,పూర్మాని రాజశేఖర్ రెడ్డి,శ్యాగ దేవేందర్,బండి జగన్,అబ్బాడి తిరుపతి రెడ్డి,మీసాల కృష్ణ,దొంతినేని చందర్ రావు,గుండి మహేష్,గుగిల్ల అంజనేయులు,శ్రీకాంత్ రావు,గుగ్గిల్ల భూమేష్,అల్వాల సాయి,సుంచుల జీవన్,ఇమ్మనేని అమర్ రావు,పోచంపల్లి రంగయ్య,తిరుపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్‌కు కార్మికుల పిలుపు మార్చి 30న భారీ సమీకరణకు సిద్ధం



**ముస్తాబాద్, మార్చి 25 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ముస్తాబాద్ మండల కేంద్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను సమీకరించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల మార్చి 30న హైదరాబాద్‌లో లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గీసా బిక్షపతి మాట్లాడుతూ, సి ఐ టి యు మరియు సి డబ్ల్యూ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హెల్త్ సెంటర్ల రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, 12 జీఓను సవరించాలని, కొత్తగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్స్‌లో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని మండలాల కార్మికులు, కర్షకులు, సోదరులు, సోదరీమణులు భారీ సంఖ్యలో మార్చి 30న హైదరాబాద్‌కు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జంకినపల్లి యాదగిరి, ఎడ్ల రమేష్, మాధురి రమేష్, చిలకల రాజేందర్, లోకం సత్తయ్య, లోకం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ హోదా రద్దు చేయడం అన్యాయం

**- వెంటనే ఉపసంహరించాలి**

**- మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి వర్కిల్ల రాజయ్య మాదిగ**



**సుల్తానాబాద్, మార్చి 25: (ప్రజా జ్యోతి)** దేశంలో క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీలకు ఎస్సీ హోదా రద్దు చేయాలనే చర్చలు వెలువడటం తీవ్రంగా ఖండనీయమని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి వర్కిల్ల రాజయ్య మాదిగ పేర్కొన్నారు. శతాబ్దాలుగా సామాజిక, ఆర్థిక, విద్యా పరమైన వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న దళితులు మతం మారినా వారి స్థితిగతులు మారవని ఆయన స్పష్టం చేశారు.మత మార్పిడి జరిగినంత మాత్రాన దళితులపై ఉన్న వివక్ష, అసమానతలు పూర్తిగా తొలగిపోవని, ఇంకా అనేక ప్రాంతాల్లో వారు అదే విధమైన అన్యాయాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎస్సీ హోదా అనేది మతంతో సంబంధం లేకుండా, సామాజిక వెనుకబాటుతనాన్ని దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగం కల్పించిన హక్కు అని వివరించారు.ఈ హక్కును రద్దు చేయడం అంటే దళితులపై మరోసారి అన్యాయం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి కీలక నిర్ణయాలపై ముందుగా దళిత సంఘాలు, సామాజిక సంస్థల అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు. ఏకపక్ష నిర్ణయాలతో కోట్లాది దళితుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టకూడదని హెచ్చరించారు.క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీలకు ఎస్సీ హోదా రద్దు చేసే ఆలోచనను తక్షణమే విరమించాలని డిమాండ్ చేశారు. దళితుల హక్కులను పరిరక్షించే విధంగా స్పష్టమైన విధానాలను ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. అన్ని మతాలకు చెందిన దళితులకు సమాన హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని వర్కిల్ల రాజయ్య మాదిగ తెలిపారు.

# మల్లారెడ్డిపేట సంఘ భవనానికి భూమి పూజ చేస్తున్న ముధిరాజ్ సంఘం సభ్యులు

**-ముదిరాజ్ సంఘ ఫంక్షన్ హాల్కు భూమి పూజ**

**గంభీరావుపేట, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** మండలా నికి చెందిన మల్లారెడ్డి పేట గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు తమ స్వంత ఖర్చులతో ముధిరాజ్ ఫంక్షన్ల్కు ముధిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు చిరంజి శంకర్ అధ్యక్షతన బుధవారం భూమి పూజ



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్స హన్మాండ్లు, ముధిరాజ్ సంఘం మండల అధ్యక్షులు శాత్రబోయిన లక్ష్మణ్. మాజి అధ్యక్షులు ఒరుగంటి నర్సింలు, ఈరబోయిన రమేష్, ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, జిల్లా ఉపాధ్యక్షుల శివంది దేవందర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముధిరాజ్లు అందజు ఐక్యతతో ఉండి ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని సూచించారు. మల్లారెడ్డిపేటలో ముధిరాజ్ సంఘం సభ్యుల తమ స్వంత ఖర్చులతో ఫంక్షన్హాల్ నిర్మించుకోవడం చాల సంతోషకరమన్నారు. ముదిరాజ్లు ఐక్యతగా ఉంటే ఏదైనా సాధిస్తామనడానికి ఇదే నదర్శనమన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేకూటి మహేష్ యాదవ " ఉప సర్పంచ్, ముధిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మెతుకు బాబు. కోశాధికారి అనప వేంకటేష్, రైటర్ అంబిటి దేవయ్య, ఫంక్షన్హాల్ కమిటి సభ్యులు మెతుకు రాజు, అనప మల్లిఖార్జున్, గెరిగంటి సరేష్. పోషవేణి బాబు. చిరంజి శ్రీనివాస్, నాయకలు గెరిగంటి మల్లయ్య, సుతారి బాలవ్వ లతో పాటు గ్రామానికి చెందిన ముధిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు. ।

# జిల్లా స్థాయి రీడింగ్ ఛాంపియన్ కు ఎంపికైన ఎ.అధ్యంత్



**ధర్మారం,మార్చి 25(ప్రజా జ్యోతి న్యూస్) :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థి ఎదుల్ల అధ్యంత్ రీడింగ్ ఛాంపియన్ పోటీల్లో జూనియర్ ఇంగ్లీష్ విభాగంలో మండల స్థాయిలో విజేతగా నిలిచి జిల్లా స్థాయిలో ఎంపికయ్యిన సందర్భంగా గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ విద్యార్థిని అభినందించి సంతోషం వ్యక్తం చేసి బహుమతిని అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు అధ్యంత్ ను ఆదర్శంగా తీసుకొని పఠనాసక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ప్రసంసాపత్రం పొందిన విద్యార్థిని ఎదుల్ల సమన్వితను గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించిన వడ్లూరి అక్షద,హనీస్ సుల్తానలను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత,అనుమల్ల శారద,సిరిపురం సునీల్, చెక్కపల్లి అరుణశ్రీ,అంగన్వాడీ టీచర్ వినోద,నాయకులు మాందాల హారీష్,ఎదుల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక కు ఆన్‌లైన్ బుకింగ్ తప్పనిసరి

**ధర్మారం మార్చి25(ప్రజా జ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ఇసుక రవాణాపై కీలక నిర్ణయం తీసుకున్నారు.అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం మాన్యువల్ కూపన్ల జారీని నిలిపివేస్తూ సర్క్యులర్ జారీ అయిందని ధర్మారం తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సర్క్యులర్ ప్రకారం,ఏప్రిల్ 1,2026 నుండి మాన్యువల్ ఇసుక కూపన్లు పూర్తిగా రద్దు చేయబడతాయి.ఇకపై ప్రజలు ఇసుకను కేవలం టీజీఎంఐవీ (మానా ఇసుక వాహనం) వెబ్‌సైట్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు.ఉప ముఖ్యమంత్రి, గనుల శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇకపై ఎలాంటి మాన్యువల్ కూపన్లు అనుమతించబడవని స్పష్టం చేశారు.

# వడగళ్ల వర్షానికి రైతన్నలకు తీవ్ర నష్టం

### పంట పొలాల్లో నేల రాలిన వరి ధాన్యం

### రైతులకు నష్టపరిహారం అందించాలి

### బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ



**కొనరావుపేట, మార్చి. 25(ప్రజాజ్యోతి)** నిన్న కురిసిన అకాల వర్షం తో రైతులు నష్ట పోయారని దాదాపు యాభై శాతం వడ్లు నేల రాలాయని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో మంగళవారం అకస్మాత్తుగా కురిసిన వడగళ్ల వర్షంతో కొ తకు వచ్చిన వరి పంట ను బీజేపీ నాయకులు రైతులతో కలిసి పరిశీలించారు. అకాల వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు ఇందులో గ్రామశాఖ బూత్ అధ్యక్షులు గుంటి పరశరములు,బిజెపి సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలంధర్,బర్కాం రమేష్,కృష్ణస్వామి ,కదర్ల వికాస్,మల్లబోయిన విజయ్,కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**వేములవాడ,మార్చ్,25:ప్రజాజ్యోతి.** వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన విక్కుర్తి లక్ష్మీనారాయణకు "ఉత్తమ ఉపాధ్యాయ ఉగాది పురస్కారం" లభించింది. తెలంగాణ సాహితి కళా సేవా సమితి, హైదరాబాద్ ఆధ్వర్యంలో అందించిన ఈ పురస్కారాన్ని పురస్కరించుకుని గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, యువకులు మంగళవారం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయన విద్యా సేవలను ప్రశంసిస్తూ, విద్యార్థుల అభివృద్ధికి చేసిన కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ మాజీ డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ ఉప సర్పంచ్ నల్ల సతీష్ రెడ్డి, గుడిసె అనిల్ కుమార్,వికుర్తి సాయి బాబు,అన్నాడీ జనార్దన్ రెడ్డి, గుడిసె పురుషోత్తం, దాసు,గుడిసె తిరుపతి, వాసు, అనిల్ రెడ్డి, అన్నడి సతీష్ రెడ్డి, రెడ్డి విజయ్ రెడ్డి,గుడిసె నరేష్, మిట్టపల్లి రాజిరెడ్డి,చందనం నరేష్,తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడి వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**ఎల్లారెడ్డిపేట మార్చి 25 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ కి చెందిన బొమ్మన వేణి రాజు ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ వద్ద నడుపుతున్న ఆటో అతుకుతప్పి ప్రమాద వశాత్తు రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ను ఢీ కొట్టి కింద పడగా స్థానిక అశ్విని హాస్పిటల్ తరలించి అనంతరము కరీంనగర్ తరలించగా తలకు తీవ్ర బలమైన గాయాలతో బుధవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు . పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు .కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

## గంభీరావుపేటలో గ్రామ సమైక్య మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ



**గంభీరావుపేట మార్చి 25 (ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని ఒకటో వార్డులో గ్రామ సమైక్య సంఘం భవన నిర్మాణానికిగ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ , మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తోపాటు పాలకవర్గ సభ్యులు మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొని బుధవారం రోజున గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ, భవనానికి సహకరించిన ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ సమైక్య సంఘాలను త్వరలో పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చి సంఘ భవనాలలో కూర్చొని మాట్లాడుకునే విధంగా త్వరలోనే పూర్తి చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు భాగ్య. వివో ఏ లు సంతోష, పద్మ, సంధ్య, వార్డు సభ్యులు ఈరవేణినరేష్, గ్యార దేవరాజు, అక్క పల్లి లతా, ఏపిఎం జయసుధ, అక్కపల్లి బాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటిలింగం, లక్కిరెడ్డి లతా రెడ్డి, లతోపాటు పలువురు అధికారులు గ్రామ సమైక్య మహిళలు. పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ నేరాల పై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు

**కొనరావుపేట, మార్చి. 25(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో బ్యాంకు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారూ. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ నేరాల రకాలు వాటి వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు.ముఖ్యంగా ఓటిపి మోసాలు సోషల్ మీడియా ఫేక్ అకౌంట్లో ద్వారా జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలగే వ్యక్తిగత వివరాలు ఎవరితో పంచుకోవద్దని అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని సూచించారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 కు ఫోన్ చేయాలని లేదా అధికారిక వెబ్సైట్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్న అనిల్ కుమార్, నందగిరి భూమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నాయిని రాజయ్య, రేగుల పరశురాములు, జిన్న పెద్దిరాజు, రాములు, రాజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి వేణుగోపాల స్వామి కళ్యాణ వేడుకల్లో డీఎస్పీ నాగేంద్ర చారి



**ఎల్లారెడ్డిపేట మార్చి 25 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి కళ్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా జరిగాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారము శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాలస్వామి కళ్యాణము ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పురోహితులు రాచర్ల రఘురాం శర్మ ,బుగ్గ ఆంజనేయులుశర్మ ,అర్చకులు శ్రీనివాస్ శర్మ ,రవీందర్ శర్మ ,నరహరి శర్మ ,బొగ్గ కృష్ణమూర్తి శర్మ, బ్రహ్మోత్సవాలను కళ్యాణాన్ని కలల పండగ జరిగాయి. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర సారి దర్శించుకుని పూజలు జరిపారు .ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి సర్పంచ్ రమేష్ గౌడ్ ఉప సర్పంచ్ పాలకవర్గం గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాము కాటుతో వృద్ధురాలి మృతి



**ధర్మారం,మార్చి25(ప్రజా జ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని గురుపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నాంపెల్లి లస్మమ్మ (78) పాము కాటుకు గురై మృతి చెందింది.మంగళవారం రోజున లస్మమ్మ తన ఇంటి ముందు చింతపండు ఆరబెట్టి,అరుగు పై విశ్రాంతి తీసుకుంటుండగా గుర్తు తెలియని పాము ఆమె కుడి చేతిపై కాటు వేసింది.కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆమె ప్రాణాలు కోల్పోయింది.మృతురాలి కుమార్తె నీరజ ఫిర్యాదు మేరకు ధర్మారం ఎస్ఐ ఎం.ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## రామడుగు బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

**రామడుగు, మార్చి, 25(ప్రజా జ్యోతి)** రామడుగు మండలంలోని అన్ని గ్రామాల బూత్ లెవెల్ అధికారులకు "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" (ూ×=) పైన బుధవారం ప్రత్యేక ప్రత్యేక శిక్షణా కార్యక్రమం శిక్షణ కార్యక్రమం అధికారులు చేపట్టారు.ఇట్టి కార్యక్రమం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఇద్దరు ప్రత్యేక శిక్షణ అధికారులచే నిర్వహించారు. అనంతరం శిక్షణ కార్యక్రమానికి రామడుగు మండల తహశీల్దార్ బి.రాజేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిర్ధవార్లు రాజ్ కుమార్,కమలేశ్వర్,గ్రామ పాలన ఆఫీసర్లు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

**గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా అకౌంట్లలో జమ చేయాలి: సీఐటీయూ నేత కొప్పుల శంకర్**

**ఇల్లందకుంట, మార్చి 25(ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను తక్షణమే పెంచాలని, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వమే నేరుగా కార్మికుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల జనరల్ బాడీ సమావేశం బండ సమ్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొప్పుల శంకర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే గ్రామ స్థాయి నుంచి ఐక్యంగా మరోసారి సమ్మె పోరాటానికి దిగాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. గత ఏడు సంవత్సరాలుగా వేతనాలు పెరగకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఇస్తున్న రూ. 9,500 వేతనం కూడా మూడు నుండి ఆరు నెలలకోసారి మాత్రమే చెల్లిస్తున్నారని ఆరోపించారు.



నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ తక్కువ వేతనంతో కుటుంబాలను పోషించడం కష్టమైందని అన్నారు. ప్రత్యేక కార్యక్రమాల పేరుతో ప్రచారం చేస్తున్న ప్రభుత్వం గ్రామస్థాయిలో పనిచేస్తున్న కార్మికుల పట్ల నిర్లక్ష్యం చూపుతుందని విమర్శించారు. కార్మికులందరికీ తక్షణమే వేతనాలు పెంచడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలని, ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు కుటుంబాలకు రూ. 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే జీఓ నంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ కమిటీ సభ్యులు కొత్తూరు మల్లయ్య, మండల కార్యదర్శి గంధసిరి సంపత్, ఉపాధ్యక్షుడు రామంచ రాజేందర్, కమిటీ సభ్యులు మారపల్లి శ్రీకాంత్, అనిల్, రవి, భద్రయ్య, రాజయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# అపర భద్రాద్రిలో ఘనంగా బ్రహ్మోత్సవాల ప్రారంభం

**పల్లకిలో ఉత్సవమూర్తుల ఊరేగింపు... భక్తుల భక్తిశ్రద్ధలు వెల్లివిరిసిన వేడుకలు**

**ఇల్లందకుంట, మార్చి 25(ప్రజా జ్యోతి):** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కార్యనిర్వహణ అధికారి కందల సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు భక్తుల ఆధ్యాత్మికోత్సాహాన్ని ప్రతిబింబించాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామ దేవాలయంలో అర్చకులు, మహిళలు కలిసి తలంబ్రాలు సిద్ధం చేశారు. సారే చీర గోటితో తీసిన ముత్యాల తలంబ్రాలను భక్తులు స్వచ్ఛందంగా సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొనడం విశేషం.



సాయంత్రం ఏడు గంటలకు గ్రామ దేవాలయం నుండి ఉత్సవమూర్తులను పల్లకిలో మేళతాళాల మధ్య ఘనంగా ఊరేగింపుగా తీసు కువచ్చి ప్రధాన దేవాలయంలో ప్రవేశ పెట్టారు. ఊరేగింపు మార్గమంతా భక్తులతో కిక్కిరిసి, జై శ్రీరామ్ నినాదాలతో మార్మో గింది.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వంశధారాచార్యులు, ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలు పలు రోజులు వైభవంగా కొనసాగనున్నాయి.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు

**డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 84 మంది మందు బాబులకు జరిమానాలు**

**వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్**

**వేములవాడ,మార్చ్,25:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 84 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు ఈరోజు కోర్టులో ప్రవేశపెట్టగా17 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు, 46 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమాన,21 మందికి ఒక్కొక్కరికి4000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు..



వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ఎస్.ఐ రామ్మోహన్ , ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.

ఈసందర్భంగాసి.ఐమాట్లాడుతూ

ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నూతన నాయబ్ తహసీల్దార్ శంకర్‌కు ఘన సన్మానం

**సుల్తానాబాద్, మార్చి 25 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయబ్ తహసీల్దార్ గర్రెపల్లి శంకర్‌ను ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ ఘనంగా సన్మానించారు. బుధవారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న సాయికిరణ్, శంకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సాయికిరణ్ మాట్లాడుతూ, నూతన బాధ్యతలు స్వీకరించిన శంకర్ ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆదాయ, భూమి సంబంధిత సమస్యల పరిష్కారంలో వేగవంతమైన చర్యలు తీసుకుంటూ ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. నాయబ్ తహసీల్దార్ శంకర్ స్పందిస్తూ, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని తక్షణ పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని, కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి సానుకూలంగా స్పందిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాతరి శంకర్ తదితరులు పాల్గొన్నారు



# రైతులకు శిక్షణ కార్యక్రమం

**గంగాధర మార్చ్ 25:(ప్రజా జ్యోతి)**

గంగాధర మండలం గర్శకుర్తి రైతు వేదికలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ తరపున రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన సంస్థ, కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త రాజేంద్రప్రసాద్ రైతులకు నానో యూరియా వాడకం, నూనె పంటల సాగు, వరి కొయ్యలు కాల్చడం వల్ల వచ్చే నష్టాలు మరియు వివిధ పంటలలో ప్రస్తుతం వచ్చే చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించరు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఆర్ శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి వి.గోపీచంద్ , రైతులు పాల్గొన్నారు.



# అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- వార్డు కౌన్సిలర్ తూము మధు

**వేములవాడ,మార్చ్,25:ప్రజాజ్యోతి.**

అంగన్వాడి సెంటర్లలో అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ తూము మధు ప్రజలను కోరారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న శిశు సంక్షేమ అభినయ్ కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో బుధవారం ఘనంగా నిర్వహించారు. 14వ వార్డులోని అంగన్వాడీ బడి లో పిల్లల వారోత్సవాల సందర్భంగా ప్రతి నెల గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతం, చిన్న పిల్లలకూ అన్న ప్రాసన చేశారు. పుట్టిన ప్రతి శిశు రెండు సంవత్సరాలు ప్రతి రోజు 16 కోడిగుడ్ల తో పాటు పౌష్టికాహారం అందజేస్తున్నారు. 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వరకు అంగన్వాడీ వచ్చి ప్రతి రోజు ఒక కూర అన్నము ఒక ఎగ్ తిని వెళ్ళాల నీ సూచించారు. ప్రతి నెల వాతావరానికి పరిస్థులకు అనుగుణంగా పిల్లలకు గర్భిణీ స్త్రీ లకు పోష్టికాహారం అందిస్తున్నారు. 14 వార్డులో 95 మంది పిల్లలు ఉన్నట్లు అంగన్వాడి ఇంచార్జ్ తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని చెప్పడం జరిగింది మరి ఈ కాయక్రంమలో వార్డు అధికారి పరుశురాం, అంగన్వాడీ టీచర్ శారదా, మహిళలు గర్భిణీ స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు.



## ఎలక్ట్రికల్ స్కూటీకి ఎస్సీ కార్పొరేషన్‌లో లైసెన్సు నిబంధనలను తొలగించాలి

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 25 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్. నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి కొరకు .రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన .ఎస్సీ కార్పొరేషన్ పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి ఎలక్ట్రికల్ బైకుకు లైసెన్స్ అనే నిబంధన పెట్టడంతో మీ సేవలో దరఖాస్తులు చేసుకోలేక .పోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .వారాల తరబడి మండల రెవెన్యూ కార్యాలయాల్లో చుట్టూ తిరిగి వేలాది రూపాయలు. సర్టిఫికెట్లకు ఖర్చు చేసుకొని. ఎలక్ట్రికల్ బైక్ కొరకు దరఖాస్తు చేసుకోను మీ సేవకు వెళితే .నిర్వాహకులు లైసెన్స్ లేకుండా



దరఖాస్తు చేసుకోరాదని నిబంధన ఉండడంతో .తీవ్ర మనస్థాపనకు గురవుతున్నారు. బై కె కొనుక్కోలే .లైసెన్స్ ఎక్కడి నుండి .వస్తుందని. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు కచ్చితంగా విషయాన్ని. చేరవేయకపోవడంతో ఈ తంతు జరిగిందని. పలువురు.వాపోతున్నారు. ముందే తెలిస్తే ఇంత శ్రమ పడే వారము.కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి. ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలకు .లైసెన్స్ అనే నిబంధనలను తొలగించి. నేరుగా మండల పరిషత్ కార్యాలయాల్లో .దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని .వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు .లేనిపక్షంలో ప్రభుత్వంపై ఎస్సీ యువత నుండి .తీవ్ర వ్యతిరేకం వచ్చే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి. గడు వు పెంచి .లైసెన్స్ నిబంధనలు తొలగించాలని .వారు కోరుతున్నారు.

## శ్రీ" ప్రగతి"లో అదరగొట్టిన "ఆకర్ష 26"

**- పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాన్ని సాధించవచ్చు...**

**- ట్రస్మా రాష్ట్ర ముఖ్య సలహాదారు యాదగిరి శేఖర్ రావు..**






**రామడుగు, మార్చి 25 ( ప్రజా జ్యోతి)**

విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు అని ట్రస్మా రాష్ట్ర ముఖ్య సలహాదారు యాదగిరి శేఖర్ రావు సూచించారు.. రామడుగు మండలం గోపాలరావుపేటలోని శ్రీ ప్రగతి పాఠశాల ఆవరణలో బుధవారం రాత్రి ఆకర్ష 26 పేరుతో వార్షికోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్మ రాష్ట్ర ముఖ్య సలహాదారు యాదగిరి శేఖర్ రావు హాజరై విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం అర్బన్ ప్రాంతాల నుండి కాకుండా గ్రామీణ పేద విద్యార్థులే ఉన్నత లక్ష్యాలను సాధిస్తున్నారని అన్నారు.. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉర్రూతలూగించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి మండల విద్యాశాఖ అధికారి రంగనాథ శర్మ వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు ఉపాధ్యాయుల బృందం తల్లిదండ్రులువిద్యార్థులు పాల్గొన్నారు.

## భగవత్ కార్యానికి రెండు లక్షలు విరాళం అందించిన మద్దుల గోపాల్ రెడ్డి

**ఎండపల్లి, మార్చి 25, ప్రజా జ్యోతి**

మండలంలోని గొడిసెలపేట గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్ ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామాలయం కమిటీ చైర్మన్ సభ్యులు , బుధవారం రోజున రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ మద్దుల గోపాల్ రెడ్డి ని వారి నివాసం (కరీంనగర్) లో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ రామనవమి రోజున అంగరంగ వైభవంగా జరిగే శ్రీ సీతారామచంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించారు ,రామాలయం నిర్మాణ దశలో ఉంది అని తెలుసుకుని ఈ భగవత్ కార్యం లో వారు కూడా పాలు పంచుకోవాలని సదుద్దేశ్యంతో ఆలయ నిర్మాణానికి 100 సిమెంట్ బస్తాలు అలాగే నిర్మాణానంతర కార్యక్రమాల లో భాగంగా నిర్వహించే విగ్రహ ప్రతిష్టాపన కోసం 2,00,000 అక్షరాల రెండు లక్షల రూపాయలు విరాళంగా అందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కోదండ రామాలయ కమిటీ చైర్మన్ చిలువేరి వెంకటేష్ , కోశాధికారి బద్రి చంద్రయ్య ,కార్యదర్శి గర్శకుర్తి దిలీప్ , ఉపసర్పంచ్ గోపు భాగ్య కేశవ్ , గోపు రాకేష్,అలాగే హనుమాన్ దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు

## గురుకులంలో మెరిసిన కళ్యాణి ఆణిముత్యాలు

**- అభినందించిన విద్యుత్ అధికారి**

**బుగ్గారం మార్చ్ 25 (ప్రజాజ్యోతి ):**

బుగ్గారం మండల కేంద్రంలోని కళ్యాణి టెక్నో ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారు. నాలుగో తరగతి చదువుతున్న జక్కుల ఆర్తి (తండ్రి సురేష్, బుగ్గారం), కత్తెరపాక యశ్వి (తండ్రి మధుకర్, శేఖల్ల) ఉత్తమ ప్రతిభతో గురుకుల ఎంట్రన్స్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తమ సత్తాను చాటారు. పల్లెటూరి నేపథ్యంలోనూ క్రమశిక్షణతో చదువుతూ ఈ స్థాయికి చేరుకోవడం విశేషమని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల పర్యవేక్షణతో విద్యార్థినులు ఈ విజయాన్ని అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎండి అబ్దుల్ రహమాన్, ప్రిన్సిపాల్ పంజాల తిరుపతి విద్యార్థినులను స న్మా ని ం చి అభినందించారు.ఇదిలా ఉండగా, బుగ్గారం మండల కేంద్రంలో జిల్లా విద్యుత్ అధికారి సుదర్శన్ అధికారులతో కలిసి పర్యటించారు. రెవెన్యూ కార్యక్రమాల భాగంగా గ్రామంలోని విద్యుత్ మీటర్లను ప రి శీ లి ం చా ర ు.




అనంతరం కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను సందర్శించిన ఆయన, సైనిక్ స్కూల్ పరీక్షలో ఉత్తీర్ణత, నవోదయ,మరియు గురుకులాల్లో సీట్లు పొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని కృషి చేస్తే మరింత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ రాజశేఖర్, సబ్ఇంజినీర్ సాయికుమార్, ఏ ఎల్ ఎమ్ రాజేష్, ఆర్ సి బాలు, పాఠశాల కరస్పాండెంట్ ఎండి అబ్దుల్ రహమాన్, ఉపాధ్యాయులు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దారును సన్మానించిన.



## మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 25 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల తహసిల్దార్ గా .నూతనంగా వచ్చిన రాపల్లి రాము డును మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. బుధవారం రోజున శాలువలతో ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. వైస్ చైర్మన్ రాజమల్లు .సర్పంచ్ బంగారు రమేష్.కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యండి మునీర్. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ .తదితరులు.

## సేంద్రియ వ్యవసాయంతో నేలకు..రైతుకు మేలు

**ధర్మారం బీఆర్సీ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ గరిమ అగర్వాల్**

**కొనరావుపేట, మార్చి.25(ప్రజాజ్యోతి)** రైతులు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల తయారీ కేంద్రం (బీఆర్సీ)ను బుధవారం ఆమె ప్రారంభించారు.

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో తయారు చేసే కషాయాలు, సేంద్రియ ఎరువులు, వాటి తయారీ విధానాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పశుపోషణతో అనుసంధానంగా సేంద్రియ వ్యవసాయం రైతులకు అదనపు లాభాలను అందిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయని చెప్పారు. జిల్లాకు మొత్తం 9 బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్లు (బీఆర్సీలు) మంజూరు అయ్యాయని, ప్రతి కేంద్రానికి రూ.1 లక్ష చొప్పున నిధులు అందజేసినట్లు వెల్లడించారు. ఈ కేంద్రాల్లో ఆవు పేడ, సహజ పదార్థాలతో తయారు చేసే ఎరువులు, కషాయాలు రైతులకు అందుబాటులో ఉంచుతున్నామని వివరించారు.రైతులు తమ సమీపంలోని బీఆర్సీ కేంద్రాలను సందర్శించి సేంద్రియ ఉత్పత్తులను వినియోగించాలని సూచించారు. వ్యవసాయ శాఖ రైతులకు ఆర్థికంగా కూడా పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం వల్ల నేల ఉత్పాదకత పెరగడంతో పాటు పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రోడ్డు భద్రత అవగాహన

**తంగళ్ళపల్లి మార్చి 25(ప్రజా జ్యోతి)**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తాడూరు ఎక్స్ రోడ్ వద్ద తంగళ్ళపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మరియు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని తంగళ్ళపల్లి ఎస్సై ఉపేంద్ర చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరం, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం వంటి ముఖ్య సూచనలు తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.



# గురుకుల పాఠశాలలో 11 సీట్లు సాధించిన విద్యార్థులు

**ఇల్లందకుంట, మార్చి 25(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలం బూజునూర్ గ్రామంలోని శ్రీ సాయిరాం పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ౧+ జజు-2026 ఫేజ్-1లో ప్రతిభ కనబరిచి గురుకుల పాఠశాలల్లో 11 సీట్లు సాధించారు.

నాలుగో తరగతి పూర్తి చేసి ఐదో తరగతికి ఎంపికైన విద్యార్థులలో ఖ. మేఘన, దీ. దివ్య, ఖ. నేహశ్రీ, జు. శ్రీనిధి, జు. నందు, =. శ్రీనిధి, ౧. వినూత్న, +. జశ్వంత్, +. హర్షిత్, జు. వర్షతేజ్, దీ. నిఖిల్ ఉన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బుర్ర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా తమ పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం కనీసం 15 నుంచి 20 సీట్లు గురుకుల పాఠశాలలో సాధించడం గర్వకారణమని తెలిపారు. ఈ ఏడాది కూడా విద్యార్థులు మంచి ఫలితాలు



సాధించడం ఆనందదాయకమన్నారు.

విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో విద్యార్థులు మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

# పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు



**రాయికల్, మార్చి 25 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని ధావన్‌పల్లి గ్రామంలో పశువుల ఆరోగ్య రక్షణ కోసం గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ప్రాథమిక పశువైద్య కేంద్రం రాయికల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 138 పశువులకు ఉచితంగా టీకాలు వేశారు. అందులో గేద జాతికి చెందిన 9 పశువులు, గోజాతికి చెందిన 129 పశువులు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలోతు ప్రసాద్, ఉప సర్పంచ్ బాణావత్ రవి పాల్గొని రైతులకు పశుసంరక్షణపై అవగాహన కల్పించారు. పశువైద్య సిబ్బందిగా ఎల్ఎస్ఏ మహమ్మద్ ఆజం ఖాన్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ గంగా చారి, ఆఫీస్ సబార్డినేట్ గంగారాం సేవలందించారు.అలాగే పంచాయతీ సెక్రటరీ మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పశువుల ఆరోగ్యం కాపాడేందుకు ఇలాంటి టీకా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు.

## పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు



**రాయికల్, మార్చి 25 (ప్రజా జ్యోతి)** బీ, వరాంం మార్చి 25 (ప్రజా జ్యోతిభీమారం వండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన 1994-95 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటారు. బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతున్న పిస్కా లక్ష్మికి ఆపరేషన్ అనంతరం రేడియోథెరపీ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో వారు కలిసి రూ. 22,000 ఆర్థిక సహాయం అందజేశారు.లక్ష్మి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, మరిన్ని దాతలు ముందుకు రావాలని పూర్వ విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ లక్ష్మి భర్త ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేష్, మల్లారెడ్డి, తిరుమల్, కోడెం నడిపి, శ్రీధర్, శంకర్ (రా×జ), శంకర్, గౌరి భూమయ్య, రాజేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.శువులకు ఉచితంగా టీకాలు వేశారు. అందులో గేద జాతికి చెందిన 9 పశువులు, గోజాతికి చెందిన 129 పశువులు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలోతు ప్రసాద్, ఉప సర్పంచ్ బాణావత్ రవి పాల్గొని రైతులకు పశుసంరక్షణపై అవగాహన కల్పించారు. పశువైద్య సిబ్బందిగా ఎల్ఎస్ఏ మహమ్మద్ ఆజం ఖాన్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ గంగా చారి, ఆఫీస్ సబార్డినేట్ గంగారాం సేవలందించారు.అలాగే పంచాయతీ సెక్రటరీ మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పశువుల ఆరోగ్యం కాపాడేందుకు ఇలాంటి టీకా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు.

## సీఈఐఆర్‌తో పోయిన ఫోన్ల జాడ బాధితులకు అందజేసిన పోలీసులు

**సుల్తానాబాద్, మార్చి 25 (ప్రజా జ్యోతి):** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో గుర్తించి బాధితులకు అందజేసిన సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్

గర్రెపల్లి గ్రామానికి చెందిన దీకొండ తిరుపతి, సుద్దాల గ్రామానికి చెందిన కాలువల నరేష్, బూపతిపూర్ గ్రామానికి చెందిన ఆత్రం ప్రకాశ్, గాదె సంపత్ రెడ్డి తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదులపై స్పందించిన పోలీసులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఫోన్లను గుర్తించారు. గుర్తించిన నాలుగు మొబైల్ ఫోన్లను బుధవారం ఎస్సై చంద్రకుమార్ బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ, సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు లేదా దొంగతనానికి గురైన వారు తప్పనిసరిగా సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా పోయిన ఫోన్లు తిరిగి పొందే అవకాశం ఉందన్నారు.




## జిల్లా వైద్య శాఖ అధికారిని అధ్యక్షతన అడ్వైజర్ కమిటీ సమావేశం



**రాజన్న సిరిసిల్ల మార్చ్26(ప్రశజాజ్యోతి )** జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రజిత రాజన్న సిరిసిల్ల అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ పి సి పి ఎన్ డి టి ఆక్ట్ ప్రకారము ఆడ భ్రూణ హత్యలను అరికట్టడానికి మరియు లింగ నిష్పత్తిని (సెక్స్ రేషియో) మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తూ, ఈ చట్టం గర్భాధారణకు ముందు లేదా తర్వాత పిండం యొక్క లింగాన్ని నిర్ధారించడం మరియు తెలియజేయడము పూర్తిగా నిషేధించడం అయినది. దీనిని ఉల్లంఘించినచో 10,000రూపాయల జరిమానా తో పాటు మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని జిల్లాలోని స్కానింగ్ నిర్వాహకులకు సూచిస్తూ, ఫారం ఎఫ్ పూర్తిగా గర్భిణీ స్త్రీ వివరాలు నమోదు చేసి జిల్లా కార్యాలయంలో అందజేయాలని, సమాజంలో ఆడపిల్లలకు సమాన హక్కులు కల్పించడం ద్వారా ఈ చట్టం పనిచేస్తుందని కావున లింగ నిష్పత్తిని మెరుగుపరచాలని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వైజరీ కమిటీ కన్వీనర్ పి ఓ ఎం హెచ్ ఎన్ డాక్టర్ నాగేంద్రబాబు, గైనకాలజిస్ట్ డాక్టర్ సూచేత లక్ష్మి, డాక్టర్ సాయికుమార్ పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ ఆదిత్య రేడియాలజిస్ట్, స్వచ్ఛంద సేవా అధ్యక్షుడు చింతోజు భాస్కర్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నహిమ, డిప్యూటీ డెమో రాజ్ కుమార్ గార్లు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ సభ్యుడికి ఘన సన్మానం

**శాలువాతో సన్మానించిన న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చ్ 25 (ప్రజాజ్యోతి)** తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికై తొలిసారిగా వేములవాడ బార్ అసోసియేషన్‌కు విచ్చేసిన జి కిరణ్ కుమార్ ను బుధవారం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం శాలువాతో ఘనంగా సన్మానించి, రాజన్న చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని అందించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## బూతు లెవల్ అధికారులకు అవగాహన




**చొప్పదండి, మార్చి 25 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండల తహసీల్దార్ పి. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం నిర్వహించారు. తాహసిల్దార్ మాట్లాడుతూ బూతు లెవల్ అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు త్రిపాల్ సింగ్, ఎండి.రహీం, గ్రామ పాలన అధికారులు, బూత్ లెవెల్ అధికారులు, మాస్టర్ ట్రేనీలు తిరుపతి, శ్రీనివాస్, శాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# హరిత విప్లవ పితామహుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత నార్మన్ బోర్లాగ్

**వేములవాడ,మార్చ్,25:ప్రజాజ్యోతి.** హరిత విప్లవ పితామహుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత నార్మన్ ఎర్నెస్ట్ బోర్లాగ్ 112వ జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో బోర్లాగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " నార్మన్ ఎర్నెస్ట్ బోర్లాగ్ హరిత విప్లవ పితామహుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అని, ప్రపంచవ్యాప్తంగా వందలాది కోట్లమందిని ఆకలి బాధలనుండి, పస్తుల నుండి రక్షించినవాడు అని, బోర్లాగ్ 1914 మార్చి 25న అమెరికా లోని అయోవాలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించాడని, బోర్లాగ్ నార్వే దేశం నుండి 1854 లో అమెరికాకు వలస పోయిన కుటుంబంలో మూడవ తరం వాడు అని, తండ్రి హెండ్రీ ఆలివర్ బోర్లాగ్ , తల్లి క్లారా, 106 ఎకరముల పొలంపై ఏడేళ్ల నుంచి 19 ఏళ్ల వయసు వరకు పొలం పని, చేపలు పట్టడం, వేటాడడం, కోళ్లు పశువులతో కాలక్షేపం, ఆటపాటలతో గడిపాడని, తాత ప్రోత్సాహం వలన మిన్నీసోటా విశ్వవిద్యాలయంలో చేరి అటవీ శాస్త్రంలో పట్టాపొంది ఉద్యోగంలో చేరాడని, తిరిగి అదే విశ్వవిద్యాలయం నుంచి ప్లాంట్ పాథాలజీ, జన్య శాస్త్రంలో పీహెచ్డీ చేశాడని, పరిశోధన లో ఆయన దృష్టి గోధుమ పంట మీద పడడం ప్రపంచానికి గొప్ప మేలు చేసిందని, చీడ పీడలు తట్టుకుంటూ అధిక దిగుబడి ఇచ్చే పొట్టి రకం వంగడాలని కనిపెట్టడం ద్వారా సంచలనం సృష్టించాడని, 1960 లో కరువు కాటకాలతో అల్లాడుతున్న ఇండియా, పాకిస్తాన్ దేశాల్లో ఆ వంగడాలని పరిచయం చేశాడని, 20వ శతాబ్ది ద్వితీయార్థంలో ప్రపంచాన్ని తీవ్ర కరువు నుంచి బయటపడేసి వంద కోట్ల మంది ప్రాణాలను కాపాడేందుకు ఆయన ఆవిష్కరణలు తోడ్పడ్డాయని, ఆయన ఆవిష్కరణల వల్ల 1960,1990 మధ్య కాలంలో వ్యవసాయ దిగుబడి రెండింతలకు మించి జరిగాయని, అది హరిత విప్లవంగా మారిందని, ఆసియా ఆఫ్రికా ప్రాంతాల్లో సైతం కోట్లాది మంది రైతులు లబ్ధి పొందారని, ప్రస్తుతం ప్రపంచం మొత్తం మీద 18.7 కోట్ల ఎకరాల్లో బోర్లాగ్ కనిపెట్టిన గోధుమ వంగడాలను వాడుతున్నారని, బోర్లాగ్ పై 2006లో 'ది మ్యాన్ హూ ఫెడ్ ద వరల్డ్' అనే పుస్తకం వచ్చిందని, ఆహార పంటల కొరతను తీర్చినందుకు 1970లో బోర్లాగ్ కు నోబెల్ శాంతి బహుమతి లభించిందని, బోర్లాగ్ 2009 సెప్టెంబర్ 12న తన 95 వ ఏట మరణించాడని" పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వావిలాల కార్యదర్శి రాము సేవలు మరువలేనివి



**జమ్మికుంట,మా ర్చి25 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం వావిలాల పంచాయతీ కార్యదర్శి గుర్రం రాము సేవలు మరువలేనివని సర్పంచ్ కొండ అర్జున్ తెలిపారు. బుధవారం బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామస్థులు రామును ఘనంగా సన్మానించారు. ప్రత్యేక అధికారుల పాలన కాలంలో పారిశుద్ధ్యం, లైటింగ్, త్రాగునీరు, ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అన్ని వర్గాలకు సమాన సేవలు అందించి ప్రజా పాలనను విజయవంతం చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు..

# లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తిమ్మాపూర్ మార్చి 25 ( ప్రజాజ్యోతి )** బెజ్జంకి శ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆలయ ధర్మకర్తలను కోరారు. ఆలయంలో ప్రతియేటా చైత్ర శుద్ధసప్తమి నుంచి చైత్ర బహుళ సప్తమి వరకు జరిగే ఈ బ్రహోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించాలన్నారు. ఏకశిలతో నిర్మితమైన ఈ ఆలయానికి ఎంతో ప్రాశస్యత ఉందని, కోరికలు తీర్చే ఇలవేల్పుగా భావిస్తూ భక్తులు ఈ జాతరకు కరీంనగర్, సిద్ధిపేట, హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచే కాకుండా నాగపూర్, నాందేడ్, గుల్బర్గా, ముంబాయి వంటి దూర ప్రదేశాల నుంచి భారీగా తరలి వస్తుంటారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.



విజయవంతంగా జాతర నిర్వహించేందుకు అందరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆకాంక్షించారు. అంతకు ముందు ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్ పూజారి,ధర్మకర్తలతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు. స్వామివారి కళ్యాణం, శకటోత్సవం, రథోత్సవాలకు హాజరు కావల్సిందిగా వారు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఆలయ పూజారి శేష మధుసూదనచారి, ధర్మకర్తలు బెజుగాం ప్రసాద్, గుబిరే చంద్రం, పొట్లపల్లి ప్రభాకర్, బోనాల మల్లేశం, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, పురుమ నారాయణరెడ్డి, ఐలేని మహేందర్ రెడ్డి, బుట్ల చంద్రప్రకాశ్, ఇస్కిల్లా ఐలయ్య, బోనగిరి శ్రీనివాస్, కొండ్ల ప్రకాష్, జంగిటి శంకర్, దొమ్మాటి శ్రీహరి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎగ్లస్పూర్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు



**కోనరావుపేట, మార్చి .25(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలోని ఎంపియుపిఎస్ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్టభారత్ కార్యక్రమం మరియు ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని మరియు ఆరోగ్యం పై అవగాహన కల్పించచరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పసుల పోశయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భూక్య గంగా, మమత కార్యదర్శి రజిత , మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో జెపీఎల్ సీజన్-3 ప్రారంభం

**జమ్మికుంట, మార్చి25 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో జమ్మికుంట ప్రీమియం లీగ్ (జెపీఎల్) సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్‌ను మున్సిపల్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ... యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంచుతాయని తెలిపారు. చెడు వ్యసనాలకు మద్యపానం,దూమపానం, గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఇలాంటి టోర్నమెంట్లు స్థానిక ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు, యువత, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన

**కథలాపూర్, మార్చి 25(ప్రజాజ్యోతి):** మండలంలోని గంభీర్పూర్ గ్రామంలో శ్రీహనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కనుల పండువగా బుధవారం భక్త జనుల మధ్య నిర్వహించారు. ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహాకుంభ సంప్రోక్షణ, ప్రథమారాధన, తీర్థ ప్రసాద గోష్టి, విశేష తదియారాధనలతో కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి మంగళాశాసనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనోహర్, ఉప సర్పంచ్ గండి తిరుపతి దంపతులు కలిసి పూజలు నిర్వహించారు. గ్రామంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హనుమాన్ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్థులు, మహిళలు హనుమాన్ దీక్షపరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

